# ఋగ్వేదీయ సాయం సంధ్యావందనం

సాయంకాల సంధ్యావందనమును ఉత్తరాభిముఖముగా కూర్చొని చెయ్యవలెను. అర్ఘ్యమును పశ్చిమాభిముఖముగా ఇవ్వవలెను. నదీతీరములో చెయ్యునపుడు నీళ్ళను బండమీద పెయ్యవలెను, నీళ్ళలో పెయ్యరాదు. గాయత్రీజపమును పశ్చిమాభిముఖముగా చెయ్యవలెను.
(అచమనము, ప్రాణాయామము, సంకల్పములను ప్రాతఃసంధ్యావందనము వలె చెయ్యవలెను) ....... శ్రీ లక్ష్మీనారాయణ ప్రీత్యర్థం సాయంసంధ్యాముపాసిష్యే

(ఆపో హిష్ఠా ఇత్యాది మంత్రములతో ప్రాతఃసంధ్యావందనము వలె మార్జనమును చెయ్యవలెను)

**జలాభిమంత్రణం :**

అగ్నిశ్చేత్యశ్య మంత్రస్య హిరణ్యగర్భ ఋషిః అగ్నిమామన్యు మన్యుపతయో అహర్దేవతా ప్రకృతిశ్ఛందః జలాభిమంత్రణే వినియోగః
ఓం అగ్నిశ్చ మా మన్యుశ్చ మన్యుపతయశ్చ మన్యుకృతేభ్యః పాపేభ్యో రక్షంతాం యదహ్నా పాపమకార్షం మనసా వాచా హస్తాభ్యాం పద్భ్యాముదరేణ శిశ్నా అహస్తదవలుంపతు యత్కించ దురితం మయి ఇదమహం మామమృతయోనౌ సత్యే జ్యోతిషి జుహోమి స్వాహా ! ఓం

(తరువాత పునర్మార్జనములను అర్ఘ్యప్రదానము వరకు ప్రాతఃసంధ్యము వలె ఆచరించవలెను)

**అర్ఘ్యప్రదానం – గాయత్రీజపః :**
(అచమనము, ప్రాణాయామములను చేసి) అద్య పూర్వోక్తైవంగుణవిశేషణ విశిష్టాయాం శుభతిథౌ ....శ్రీ లక్ష్మీనారాయణ ప్రేరణయా శ్రీ లక్ష్మీనారాయణ ప్రీత్యర్థం సాయంసంధ్యార్ఘ్య ప్రదానమహం కరిష్యే (అని సంకల్పము చేసి ప్రాతఃసంధ్యము వలె మూడు సార్లు అర్ఘ్యములను, కాలాతిక్రమమైనచో ప్రాయశ్చిత్తార్ఘ్యమును ఇవ్వవలెను. తరువాత భూతోచ్చాటనము, ఆసనశుద్ధి ఆచరించి ప్రాతఃసంధ్యమువలె ప్రాణాయామము, అంగన్యాస, కరన్యాస, ధ్యాన ఇత్యాదులను చేసి గాయత్రీజపమును శక్త్యనుసారము చెయ్యవలెను.

**సంధ్యోపస్థానం మరియు దిఙ్నమస్కారం**

(పశ్చిమాభిముఖముగా నిలుచుకొని ప్రాతఃసంధ్యము వలె జాతవేదసే ఇత్యాది మంత్రములతో ఆచరించవలెను. ఓం నమః ప్రతీచ్యై దిశే ఇత్యాది మంత్రములతో పశ్చిమదిక్కునుండి ప్రారంభించి క్రమముగా దిఙ్నమస్కారములన చెయ్యవలెను. తరువాత ఓం సంధ్యాయై నమః ఇత్యాది మంత్రములతో సంధ్యాదిదేవతలకు నమస్కరించి గోత్రాభిదానమును చెయ్యవలెను.

**సమాపనం :**

యస్య స్మృత్యా చ నామోక్త్యా తపః సంధ్యాక్రియాదిషు
న్యూనం సంపూర్ణతాం యాతి సద్యో వందే తమచ్యుతం
మంత్రహీనం క్రియాహీనం భక్తిహీనం రమాపతే
యత్ కృతం తు మయా దేవ పరిపూర్ణం తదస్తు మే

అనేన సాయం సంధ్యావందనేన భగవాన్ భారతీరమణముఖ్యప్రాణాంతర్గత సవితృనామక శ్రీ లక్ష్మీనారాయణ ప్రియతాం ప్రీతో వరదో భవతు శ్రీ కృష్ణార్పణమస్తు.
(ఉద్ధరిణితో నీళ్ళను వదిలి రెండు సార్లు ఆచమనము చెయ్యవలెను)
మధ్యే మంత్ర తంత్ర స్వర వర్ణ లోపదోష ప్రాయశ్చిత్తార్థం నామత్రయమంత్రజపం కరిష్యే
అచ్యుతాయ నమః అనంతాయ నమః గోవిందాయ నమః (మూడు సార్లు)
అచ్యుతానంతగోవిందేభ్యో నమః

కాయేనవాచా మనసేంద్రియైర్వా బుద్ధ్యాత్మనా వా అనుసృత్ స్వభావం
కరోమి యద్యత్ సకలం పరస్మై నారాయణాయేతి సమర్పయామి